# తిరగబడ్డ కోడలు





నిద్ర మంచంమీంచి లేస్తూనే టప్పున ఇంత పసరు వాంతి చేసుకున్న కోడలువైపు కళ్ళు విప్పార్చి చూసింది పార్వతమ్మ. ఏదో అర్థమైన దానిలా మునిమునిగా నవ్వుకుంటూ పెరట్లో గిన్నెలు తోముతున్న మంగ దగ్గరకెళ్ళి "కోడలు నేనెళ్ళాక బైట జేరిందిటే" అనడిగింది గుసగుసగా.

పార్వతమ్మ అడిగే దేమిటో మొదట అర్థం చేసుకోలేని మంగ తెల్లబోయి చూసి అంతలోనే గ్రహించిన దానిలా "అవునమ్మగారూ నాకు ఆ మాటే గమనం లేదు" అనేసింది చప్పున. "అందితే గామోసు కోడలమ్మగారు మీరెళ్ళిన కాడినుంచి అదోలా వుంటున్నారు. తిండి తినడం తగ్గించే గారు. గిన్నెల్లో వండిన వంటకాలన్ని అలాగే వుండి

పోయేవి. ఏమండీ అంటె వంట్లో బాగాలేదే" అనేసేవారు. అదదీ సంగతి. నేనేదో అనుకు న్నానుగాని ఇదన్నమాట. మంగ తన ఉత్సాహా న్నంతా మాటల్లో వెల్లడించేసింది.

ఉష్ నెమ్మది... వారించింది పార్వతమ్మ. కోడలికి నెల తప్పిందన్న మాట అనుకున్నప్పటి నుంచీ ఆమెలో వెర్రి ఆనందం కట్టలు తెంచు కుని ప్రవహించే నదీ ప్రవాహంలా పరవళిస్తు న్నది.

భాస్కరరావు తర్వాత ఆ యింట్లో మరో పసి పాప పారాడలేదు. పసిపిల్లలకోసం వాళ్ళ ముద్దు ముచ్చటల కోసం మొహంవాచి వున్న పార్వత మ్మకు ఇన్నాళ్ళకి ఆ కోర్కె తీరబోతుందంటె సంతోషం కాకపోతే మరేం వుంటుంది.




భాస్కరరావు పెళ్ళికి వచ్చిన పెద్దలు, పేరం టాళ్లు "మీరు పిల్లాపాపలతో కలకల్లాడుతూ వర్ధి ల్లాలి" అని దీవిస్తుంటె కోడలు "అంతకన్నా మరో దీవెన దొరకలేదా మీకు. మాకు పిల్లలు పుట్టాలని మీరేమీ కోరి దీవించక్కర్లేదు అని విరు చుకుపడుతుంటె పేరంటాళ్ళతోపాటు తనూ తెల్లబో యింది. చదువు, సంపదా వున్న ఆడపిల్లలం దర్ధా ఇలాగే పెడసరంగా వుంటారా. తన కోడ లేనా అనుకుంది కూడా. అప్పుడే నలుగురు ఆడాళ్ళు తనని చుట్టేసి "అదేం కోడలే బాబూ ఎంత డబ్బుంటె మాత్రం అంత పెడసరమా. మాకూ కోడళ్ళొచ్చారుగాని ఇంత విపరీతం చూడ లేదెక్కడా అని బుగ్గలు నొక్కుకుంటె పార్వతమ్మ దిక్కు చచ్చిపోయింది. ఆ కోడలు కావాలని కొడుకు మనసు విర్చి మరీ చేసిందా పెళ్ళి. అడుగులోనే హంసపాదా అన్నట్లు కోడలి బుద్ధి అందరిలోనూ తెలిసిపోయింది. అదీ పార్వ తమ్మ బాధ. అందుకు తగట్టుగా పెళ్ళయి రెండేళ్ళయినా ఎన్నో ఏళ్ళయినట్లు "అమ్మాయి నీళ్ళోసుకుందా? "ఊ లేదూ. అవునులే ఆ రోజే భగవంతుడు ఆ అమ్మాయి నోట్లోంచి అంతలేసి మాట లనిపించాకా ఇంకా ఎలా పుడ్తారు? ఈ రోజుల్లో పిల్లలు లేకుండా గొడ్రాళ్ళల్లా వుండటం ఫేషనేలే" అని వ్యంగ్యంగా ఎత్తి పొడుస్తుంటె ఆ కోడలికి ఎలా వుండేదోగాని పార్వతమ్మకి మాత్రం మహాబాధగా, బిడియంగా వుండేది.

నిజంగానే తన కోడలి కడుపు ఫలించదేమో తనకి మనవళ్ళతో ఆడుకునే భాగ్యం కలగదేమో అని అంతర్గతంగా కుమిలిపోతున్న దిన్నాళ్ళుగా అటువంటి దిప్పుడు కోడలికి కడుపొచ్చిన చిహ్నాలు కనిపిస్తుంటే తనే తల్లి కాబోతున్నట అనేంత సంతోషం, ఆ ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలనే ఉత్సాహం ఆమెలో అంత కంతకీ ఉధృతమైపోతుంటె నిలవరించుకోలేక "మా కోడలికి నెలతప్పింది తెలుసా!" అని ఇరుగు పొరుగు ఆడవా రందరికీ చాటావూరి వచ్చింది. "నిజంగా! నేను కనిపెట్టలేకపోయా సుమీ...? ఆశ్చర్యాన్ని వెల్లడించబోయింది.

"మా కోడల్లా మీ కోడలుకూడా స్నానంచేసి యింట్లో కెళ్ళిపోతుందేమో అనుకున్నాను." తన మందిమతికి నొచ్చుకుంది సీతమ్మగారు.


"ఈ రోజుల్లో చదువుకున్న అమ్మాయిలు ఆ మూడురోజులూ పీడిగా కూర్చోవడానికి కిష్ట పడరు" ఈసడించుకుంది తల నెరిసిన ఓ బామ్మ గారు.

"నీ కోడలు కడుపులో వుందంటె నాకేం నమ్మకం లేదమ్మా. ఈ రోజుల్లో ఎన్నో మందు లొస్తున్నాయట అటువంటివికూడా మాపుకోవ డానికి, "మీ కోడలు కనేవరకు నమ్మకంలేదు" అనే భావాన్ని గూఢంగా వెళ్ళడించిందో యిల్లాలు. ఆ మాటకి పార్వతమ్మ గుండె ఝలు మంది. ఉత్సాహమంతా నీరుకారిపోగా" మందులు కూడా వున్నాయా" అంది నీర్సపడిపోతూ అయినా రాకరాకవచ్చిన అదృష్టాన్ని చేజేతులా పులుపుకునే వారుంటారా ఎక్కడైనా?" పిల్లలు పుట్టడానికి మందులు లేవుగాని అక్కర్లేదంటె నవెకరకాల మందులు "అప్పుడెప్పుడో కోడలు తన చెల్లెలు కూతురుకి బోధించింది కదూ. ఆ ప్పుడు నాలుగోసారి కడుపుతో వుందికూడా. ఆ మాట లిన్నప్పుడు పార్వతమ్మకి ఏదేదో గుర్తుకు రాసాగాయి. ఏమో. ఈ చదువుకున్న పిల్లలు ఏ పేళకు ఏం చేస్తారో!" అనుకోగానే ఆమెకు నిజం గానే భయం పట్టుకుంది. తన కోడలు కూడా ఏదో చేస్తుందని. ఆ పిచ్చిసన్నాసొకడు అది ఆడించి చెప్తే అడితానంటాడు గాని అడిగో ఆలోచనా. పాలోచనా. అమ్మతో సంప్రదించాలి అనే ఇంగి తంకూడా వుండదు. కొడుకు మెతకతనాన్ని కాస్సేపు తిట్టుకుందామె. వాడికి ఈ రోజే గట్టిగా చెప్పేస్తాను. "నీ పెళ్ళాం చెప్పినట్లు తందానతాన అన్నావంటె నే నిప్పుడే కాశీకి పోతాను. పిల్లలు లేని కొంపలో ఇంకో క్షణమైనా వుండను. ఇది ఇల్లా... పిల్లలు లేని కొంప ఓ కొంపేనా... వాళ్ళ ఆటపాటలు లేని ఇల్లు నరకంతో సమానం... ఇలా ఇలా కేకలేస్తాను అని నిశ్చ యించుకున్నాకే పార్వతమ్మకి మనసు కాస్త కుదుటపడ్డట్టయింది.

ఆ రోజంతా పార్వతమ్మ కోడలిని కనిపెట్టు కునే వుంది. కాఫీ తాగింది, ఫలహారం ముట్టుకో లేదు. అన్నంకూడా సరిగా తిందికాదు. అదేమే అంటే నాకు వంట్లో బాగా లేదత్తయ్యా అని విసుక్కునే కోడలివైపు ముసిముసిగా చూసి ముసి ముసిగా నవ్వుకుంది పార్వతమ్మ. నాకు తెలుసు లేవే. ఈ బాధంతా వెనక మేమూ పడ్డవాళ్ళమే గాని, అని మనసులో అనుకుంటూ.

ఆ సాయంత్రం బాగా చీకటి పడ్డాక కొడుకు. కోడలు బయిలుదేరుతుంటె "ఎక్కడికిరా" ఆత్రంగా అడిగింది పార్వతమ్మ.

"ఇక్కడికే" జవాబిచ్చింది కోడలు. కాళ్ళు చెప్పుల్లో పెట్టూ ఆడిగేది- నమ్మకాదు అన్నట్లు



# తిరగబడ్డ కోడలు

పళ్ళు కొరుకును రెట్టించిందామె. సుశీల వంట్లో బాగాలేదట డాక్టరు దగ్గరకని... నసుగుతూ ఆగిపోయే కొడుకుపైపు మిర్రిమిర్రి చూసింది పార్వతమ్మ ఓరి చవట సన్నాసీ అన్నట్లు. ఆమె చూపులకే మాటలుంటె నీ పెళ్ళాని కొచ్చింది ఏ జబ్బో కాదురా నీకొచ్చుకుంది అంటె నీవు త్వరలో తండ్రివి కాబోతున్నావు అని అర్థమవును. అసలే కనుచీకటివానికితోడు భాస్కరరావు తల వంచుకుని నిల్చున్నాడు తల్లిముందు. కొడుకు తీరు చూస్తుంటె తను జడిసినంతా జరిగేలాగనే వుందిమరి. ఏ వుపాయంతో ఆ ఆపదను కాచుకో గలదు? పార్వతమ్మకు ఆ క్షణంలో తోచిన ఉపాయం "నేనూ వస్తాను పదండి. నాకూ వంట్లో బాగాలేదు అనడమే. ఆ మాటకి అదిరిపడి చూసింది సుశీల అసలిస్తే పేచీపెట్టక పెద్దారీ పెద్దాళ్ళు అనుకుంది చిరాగ్గా. ఇక ఆ రోజుకి డాక్టరు దగ్గరకెళ్ళే అభిప్రాయాన్ని ఒదులుకుంటూ "పోనీ అత్తయ్యను తీసుకెళ్ళండి రేపు నన్ను తీసుకెళ్దురుగాని" అంటూ గదిలోకెళ్ళి పోయిందామె అక్కసునంతా నడక విసుర్లో చూపిస్తూ.

"అమ్మా! ఎంత గడుసుదానివే..." బిత్తర పోయింది పార్వతమ్మ. అంతలోనే తేరుకుని "నేనుమాత్రం ఎందుకులేరా" అంటూ, పోనీ ఎలాగూ బైలుదేరావుగా అలా మార్కెట్టుకెళ్ళి రేపటికి కూరలు తీసుకురా" అంది తనూ లోపలికెళ్తూ.

ఏవిటో ఈ ఆడాళ్ళు..."వాళ్ళ అంతరంగాలను అర్థంచేసుకోలేని భాస్కరరావు సంచితీసుకుని కూరలకోసం బైలుదేరాడు. మంచంమీద పడుకున్నదన్నమాటేగాని సుశీలకు మనసు మనసులో లేదు. చిరాగ్గా, వీరసంగా, కోపంతోనూ, అక్కసుతోనూ, బుసలుకొడ్తున్నదామె అంతరంగం. "అలా వీల్లేదు, అలా జరగనివ్వను. ఇది నిజం కాకూడదు. అప్పుడే పిల్లలా. ఛీ.. ఛీ... ఏమంత వయసు మీదపడిందని...?" ఇలా రకరకాలుగా మండిపడ్తున్నది మనసు. అదీగాక పిల్లలతో చుట్టుముట్టే అవస్థలు వాళ్ళు ఆకస్మికంగాచేసే పెదవపనులు, వాళ్ళతోవచ్చే చిక్కులు చికాకులు, రోగాలు రొష్టులు, వరసగా జ్ఞాపకం వచ్చి మరింత మతిపోయేలా చేస్తున్నాయి. పిల్లలుపుట్టే పోయే స్వేచ్ఛ. స్వాతంత్ర్యాలు వచ్చి చుట్టుకునే బంధాలు ఆమెను భయపెట్టున్నాయి. పిల్లలుపుట్టిన ఆడవాళ్ళ అందం ఎలా కరిగిపోతుందో. బైట ప్రపంచానికి దూరమై పిల్లలతోడిదే లోకమని మురిసిపోయే ఆడవారి హీనపు బ్రతుకులు మెదుల్తున్నాయి మదిలో.

"అందం, ఆకర్షణ పోయాక ఆనందానికి మిగిలేదేవిటి నా బొంద. ఇరవై ఏళ్ళకే అమ్మమ్మల్లా తయారయ్యి. సుఖం, సంతోషం, ఆనందం, అన్నీ పొగొట్టే పిల్లలు పుట్టకపోతే నేం? తనకంటె చిన్నవాళ్ళు పిల్లలు పుట్టాక ఎలా పాడై పోయింది. వాళ్ళభర్తలు, భార్యలదగ్గర దొరకని ఆనందంకోసం పరానురక్తులయ్యిందీ తల్చుకుంటె. రేపు తనస్థితీ అలాగే వుంటుందేమో" అనేభయం ఆమెలో అశాంతిని రేపుతున్నది.

"పిల్లలు పుట్టడం ఒక మహావరం. ఆ వరాన్ని కాలదన్నుకో జూస్తున్నావా" ఆమెలో స్త్రీత్వం నిలదీసింది.

ఈ రోజుల్లో పిల్లలు లేకపోవడమే ఓ పెద్ద వరం అనుకుంటున్నారు. వాళ్ళు పుట్టి బ్రతుకులో సుఖ సౌఖ్యాలను దూరంచేసేప్పుడు అటువంటి పిల్లలు పుట్టక పోతేనేం,... ఎదురు ప్రశ్న వేసుకుందామె.

ఎదిరింటామె పెళ్ళయి ఇరవై ఏళ్ళయినా తనకి ఒక్క నలుసన్నా పుట్టలేదని కనిపించని దేవుళ్ళ కందరకూ మొక్కి వాపోతూంటుంది. అనేకసార్లు సుశీలని చూసి నీకు కూడా నా స్థితే వచ్చినట్లుందే, మనిద్దరం ఒకే బండిలో ప్రయాణిస్తున్నాము అని దిగులుగా అనేది. అంటే నాకూ లేరు పిల్లలు నీకూ లేరు. ఇక పుట్టరుకూడా అనే భావంతో. ఆ మాటకి తన అత్తగారు మొహం మాడ్చుకుంటూ "మాకోడలు చిన్నగాక మొన్నొచ్చింది కాపరానికి" అని విదిలించేది.

పిల్లలకోసం అంతలా తపించిపోతారేం ఈ ఆడవాళ్లు! అక్కడికి తను ఆడది కానట్లు చీదరించుకుంది సుశీల.

ఆ మర్నాడు సుశీల పెరట్లో కూర్చుని మొహం కడుక్కుంటుంటే అక్కడే గిన్నెలు తోలుస్తూ కూర్చున్న మంగ ఇంత మొహం చేసుకుని "ఇంకెన్ని నెల్లకి మనింట్లో ఓ బుజ్జిపాపాయి వెలుస్తాడు చిన్నమ్మగారో" అంది కొంటె నవ్వుతో.

ఆ మాటకి చిన్నమ్మగారు మునిముసిగా నవ్వుతూ పోవే పాడుదానా" అని సిగ్గుతో మెత్తగా మందలిస్తారని మంగ ఊహ. కాని జరిగింది అందుకు విరుద్ధంగా. సుశీల దాన్ని మింగేసేలాచూస్తూ "ఏ మొహం, బుద్ధిగా నీ పనిచేసుకో" అని గసిరేసి లోపలికెళ్ళిపోతుంటె అదిరిపడ్డ మంగ బిత్తర చూపులు చూస్తూ "ఈ అమ్మకి ముక్కుమీదేవుంటుంది కోపం" అనుకుంది మనసు చిన్నబుచ్చుకుంటూ.

ఈ రోజైనా డాక్టరు దగ్గరికెళ్ళాలి, అనుకుంటూనే మరో పది రోజులు గడిపేసింది సుశీల. డాక్టర్ దగ్గరికెళ్ళకుండానే. అందుక్కారణం అత్తగారైన పార్వతమ్మ ఆమె ఎక్స్‌రే కళ్లూను. ఇద్దరాడాళ్ళ మధ్య నలిగిపోతున్న భాస్కరం అటు తల్లిమాటను మన్నిస్తూ, ఇటు భార్యమాటను తృణీకరించలేక సతమతమై పోతున్నాడు.

ఓ పక్షం రోజులు కోడలి మీదే నిఘా వేసి వుంచిన పార్వతమ్మ ఇక కోడల్ని కాయడం నా వల్ల కాదు బాబూ అనుకుంది విసుగుతో. చెల్లెలికి బాగాలేదని తనకోసం కలవరిస్తున్నదనే వార్త మోసుకొచ్చింది కార్డు. తనని చూడాలనే బుద్ధిపుట్టి చెల్లెలు ఇలా రాయిస్తున్నదని [illegible] అనుభవ పూర్వకంగా గ్రహించిన పార్వతమ్మ ఈ సారి ఆ ప్రయాణాన్ని రద్దుచేసుకోవాలని అనేకసాకులు వెతకబోయింది. కాని కొడుకు, కోడలు పంతం పట్టినట్లు "పాపం. ఆవిడ ఏదశలో వుందో. అవసాన దశలో అయినా వెళ్ళి చూడకపోతే ఎలాఅని శతపోరేసరికి ఇక వెళ్ళక తప్పిందికాదు. వెళ్తూ వెళ్తూ కొడుక్కి కోడలికి ఎన్నో బుద్ధులుచెప్పి, మంగకి కోడల్ని కనిపెట్టి వుండాల్సిందిగా మరి మరి చెప్పి వెళ్ళిపోయింది చెల్లెల్ని చూట్టానికి.

చెల్లెలి జబ్బు మామూలే. ఒగుర్పు. ఆయాసమూను. అక్కగార్ని చూస్తూనే ఇంతమొహం చేసుకుని 'వచ్చావా అక్కయ్యా నాపని అయిపోయిందిలే నిన్ను చూస్తానో చూడనో అని ఇదిగానుగాని నిన్నుకూడా చూడగలిగాను" అంటూ కళ్ళనీళ్లు పెట్టుకుంది. పార్వతమ్మ వెళ్ళిన వేళా విశేషమో ఏమో ఆ చెల్లెమ్మకి ఆయాసం. వగర్పూ కాస్త తగ్గుమొహం పట్టాయి. ఎప్పటికప్పుడు పార్వతమ్మ ఇకవెళ్తాను. "అని బైలుదేరుతుంటే" ఇంకో రెండురోజులుండక్కా నిన్ను


## పొడుగు పెరగండి!

"WHEN NATURE FAILS"

ప్రపంచ ప్రఖ్యాతిపొందిన మా 'హైటెక్స్' "Hytex" ఔషధం ఉపయోగిస్తే మీరు గ్యారంటీగా 2 నుంచి 6 అంగుళములవరకు పొడుగు పెరగగలరు. ఏ వయస్సులోవున్నా ఫరవాలేదు. స్త్రీ. పురుషులు పుచ్చుకోవచ్చు. ఒకఫియల్ వెల (20 Tabs) రూ. 3-75 పోస్టేజి అదనం. నెరసిన శిరోజాలను పోగొట్టుకోండి. యువకుల్లా కనిపించండి. మీరుయువకుల్లాగా మెలగండి. "బాల్ కాలా తేల్" "BAL KALA REL" తెల్ల వెంట్రుకలు శాశ్వతంగా వ్రేళ్ళతోసహా నల్లబడేలా చేస్తుంది. ఒక ఫియల్ వెల రూ. 3-75. పోస్టేజి అదనం. 3 ఫియల్స్ వెల రూ. 7-50.

ఉత్తరములు ఆంగ్లంలో వ్రాయండి.

PS: Advance money from Ceylon & abroad counries.

N. B. Correspond in English

M/S. UNITED COMMERCIAL Co.

Beat No. 29 A. W V/5)

Flat Door No. 3883

AMBALA CANTT (N. India)

"అవిశతో "తొక" లొచ్చారే... వాళ్లు ఏ కిష్టుని ఇచ్చారు. మరి నన్ను పిలవకు"

రంగనాయకి యింక యెంత పిలిచినా పులక లేదు పలకలేదు "అక్కర్లు.. పెళ్ళవద్రా మవ్వా" వినుక్కుంటూ అత్తగారిని అర్థం చేసుకోలేకపోయానే అని విచారిస్తూ వంటఇల్లు అనబడే "అర్థ" గదిలోకి అడుగుపెట్టింది రంగనాయకి.

• • •

రంగనాయక్కి రెండురోజులుగా జ్వరం పేలిపోతోంది. అందరూ చూసి వెడుతున్నారు. కాఫీ. కావ... పంపించి కామేశ్వరి... నాగమణి సాయపడుతూనే వున్నారు. చిన్నా కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. వదిన అంటే- అతనికి తగని యిష్టం. కాని అన్నయ్య సర్వస్వం తనే అనుకుంటూ మిగతా అందరిని పరాయివాళ్ళుగా చూస్తుంటే తనకి చిరాగ్గా వళు మండుతుంది.

క్రింద కాపురంవున్న ఓ ముసలావిడవచ్చి చూసి.

"అమ్మో ఇది మామూలు జ్వరంకాదు. "అమ్మవారు" అంటూ ఆ మేడలో అందరికి పనికట్టుకు చెప్పి మరీ వెళ్ళింది.

అమ్మవారనేసరికి అందరి రాకా "బంద్" అయిపోయింది. రంగనాయకి ముఖంనిండా పొక్కులతో భయంకరంగా వున్నా చిన్నవాడైనా చిన్నా ఆమెని ఒక్కక్షణంకూడా వదల్లేదు. "చిన్నా... నువ్వెంత మంచివాడివి... యెంత తెలివితక్కువదాన్ని కాకుంటే నీతో పోట్లాడానూ... నాకు బొత్తిగా యేం తెలియదు" అంటూ బాధపడుతున్న వదిన్ని ఓదార్చేవాడు చిన్నా. ఎంతో పెద్దవాడిలాగా.

"చిన్నా... ఇది మంచి జబ్బుకాదు... నువ్వు అసలే చిన్నవాడివి... నువ్వు వెళ్ళిపో బాబూ..." అంటూ బ్రతిమిలాడింది.

"నాకేం భయంలేదు చిన్నా ఈ స్థితిలో వదిలి వెళ్ళలేను వదినా. రేపో యెల్లుండో అన్నయ్య వచ్చేస్తాడు. భయపడకు వదినా. నీకు త్వరగా తగ్గిపోతుందమ్మా" అంటూ తలనిండు పరిచేసి దుప్పటిమార్చి సపర్యలు చేస్తుంటే... రంగనాయక్కి దుఃఖంతో మాటరావటంలేదు. ఇంత చిన్న వయస్సులో యెంత దయ... ఎంత జాలి... అంతా సీతాపతి పోలికే... "చిన్నా అంత వుండగా సీతాపతీ ఇలాగే వుండేవాడు" అన్న పిన్నత్తగారిమాటలు గుర్తుకువచ్చి అతని ముఖానే చూస్తూ వుండిపోయింది రంగనాయకి.

"వదినా యేమిటలా చూస్తున్నావ్?" వేపమండతో విసురుతో అన్నాడు. "యేమిటో చెప్పనా? చిన్నా నువ్వెంత ముద్దొస్తున్నావో తెలుసా? అంటూ అతన్ని రెండు చేతులతోనూ లాక్కుని గట్టిగా ముద్దుపెట్టుకుంది. చిన్నా మొదట తెల్లబోయి అంతలోనే సిగ్గుతో "ఛీ యేమిటీ..." అంటూ ఆమె చేతు

## గాథావళి - 248

# ట్రూమన్ - చేపలవేట

ఒకప్పుడు అమెరికా అధ్యక్షుడుగా వున్న ట్రూమన్ వోసారి తనస్నేహితుడితో చేపలవేటకు బయలుదేరాడు. వాళ్ళిద్దరూ వో పందెం వేసుకున్నారు.

"ఎవరి గాలంలో ముందుగా చేప పడితే వాళ్ళు రెండో వ్యక్తికి విందు చెయ్యాలి।"- ఇదీ ఆ పందెం.

ట్రూమన్ ఒక సభలో ప్రసంగిస్తూ ఈ విషయంగురించి చెబుతూ "నా స్నేహితుడు చాలాతెలివైనవాడు. తన గాలంలో చేప పడగూడదని పైపైనే విసురుతూ లాగుతున్నాడు." అంటుండగా సభలోనుంచి ఒక వ్యక్తి లేచి "అప్పుడు మీరే ఆయనకు విందు చెయ్యవలసి వుంటుంది।" అన్నాడు.

"నేనెందుకు చేస్తానూ? అసలు నా గాలానికి ముల్లు తగిలిస్తేగదా। చేప పడటానికి?" అంటూ నవ్వాడు ట్రూమన్.

"శ్రీ వాసవ్య"

ల్లోంచి తప్పించుకొని తిరిగి వేపాకుతో విసురుతూంటే రంగనాయకి అతన్నే చూస్తూ వుండిపోయింది.

"చక్కటి ముఖం... నొక్కుల క్రాపు... యెంత బాగున్నావ్. పెద్దవాడివైతే ఇంకా యెంత బాగుంటావో.

"................."

ఏదో గుర్తు వచ్చినట్లయి. చిన్నా ఈ జబ్బు మంచిది కాదు. ఒకవేళ నీకే తనక వస్తే... అప్పుడు...అప్పుడు నీ ముఖం గుంటలుపడి నల్లగా వికృతంగా ...వద్దు .. చంద్రబింబంలా వుండే నీ ముఖం, మెరిసే నీ కళ్లు .. యేమైనా అయితే...నేను చూడలేను. నన్ను వదిలివెళ్ళిపో చిన్నా... వెళ్లు దూరంగా... అతి దూరంగా వెళ్ళిపో చిన్నా —

రంగనాయకి పిద్దగా అరుస్తూ మంచంమీద నుంచి క్రిందపడింది. పక్కనే నిద్రిస్తున్న రుక్కమ్మ. అయ్యో నా తల్లీ... యేం జరిగిందే అమ్మా" అంటూ ఇల్లూ మంచం అంటవుయ్యాలలాగా వూగుతున్నట్లు అవుతూంటే.

"అయ్యో.. ఇదేమిటే ...తల్లి... ఇలా జరుగుతున్నదేంటి" అంటూంటే బయటనించి ప్రజలు చేసేగోల అరుపులు పెద్దగా విన్పిస్తున్నాయి. "భూ కంపం... భూ కంపం" అంటూ ఇల్లు వదిలి ప్రజలందరూ రోడ్డు మీదకి వచ్చేశారు. రుక్కమ్మకి నిద్రమత్తు పూర్తిగా వదిలిపోయింది. రంగనాయక్కి యేమిటోగా వుంది. యేమిటీ...నేను ఇందాకటివించీ కలగన్నానా

లేక నిజంగానే ఇదంతా జరిగిందా... ముఖం మీద చెయ్యిపెట్టి తడిమి చూసుకుంది. నిద్దలో చెమటకి తడిసిన కుంకుమ ప్రేలికి అంటడం మినహా ముఖంలో మరే పొక్కులూ లేవు. ఎదురుగా చిన్నా కూడా లేడు. కలలోని ఆవేదనా బాధకి చెమటతో వళ్ళంతా తడిసి జాకెట్టు అతుక్కుపోయింది. అమ్మయ్య... నిజంగానే అమ్మవారు వచ్చిందేమో అని హడలిపోయింది" అమ్మయ్య అనుకుంటూంటే ఈ లోపల.

"అక్కా... అక్కా రంగా" అంటూ రుక్కమ్మ తమ్ముడు వీరాస్వామి కంగారు పడిపోతూ లోపలికి వచ్చి అక్కని మేనకోడలని రెండు చేతులతోనూ గట్టిగా పట్టుకుని లాక్కువెళ్ళాడు.